మహిళాభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట: కల్యాణలక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్/ కేతేపల్లి/ నార్కట్ పల్లి/ రామన్నపేట, జనవరి 22 : మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తున్నదని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కట్టంగూర్ మండలంలో41మందికి, కేతేపల్లి మండలంలో 33 మందికి నార్కట్‌పల్లి మండలంలో 100 మంది, రామన్నపేట మండలంలో 37 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయా మండలకేంద్రాల్లో సోమవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తున్నదన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే హైదరాబాద్, విజయవాడ జాతీయ రహదారి అభివృద్ధికి నోచుకోకపోవడంతో గమనించి సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి నాగపూర్ నుంచి విజయవాడ వరకు పరిశ్రమల కారిడార్‌గా మార్చడంతో పాటు రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కల్యాణలక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం ఇచ్చేందుకు గైడ్‌లైన్స్ చేస్తున్నామని తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. చిట్యాల – భువనగిరి రోడ్డును నాలుగు లైన్ల రోడ్డుగా మార్చేందుకు త్వరలోనే టెండర్ ప్రక్రియను ప్రారంభించనున్నట్లు తెలిపారు. కట్టంగూర్‌లో ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, తాసీల్దార్ డొంకెన స్వప్న, ఎంపీడీఓ పోరెళ్ల సునీత, సర్పంచులు చెనగోని సతీష్, అయితగోని నారాయణ, సుంకరబోయిన వెంకన్న, పనస సైదులు, ఎంపీటీసీలు మాద యాగిరి, హరి కృష్ణ, మాజీ జడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహా, మాజీ ఎంపీపీ కొండ లింగస్వామి, కేతేపల్లిలో ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, తాసీల్దార్ ఎన్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ వై.హరి కృష్ణ, నార్కట్‌పల్లిలో ఎంపీడీఓ యాదగిరి, తాసీల్దార్ పద్మ, రామన్నపేటలో జడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్‌మోహన్, తాసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, సర్పంచులు గోదాసు శిరిషాపృథ్వీరాజ్, గుత్తా నర్సిరెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, రేఖ యాదయ్య, ఉప్పు ప్రకాశ్, చెరుకు సోమయ్య, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎండీ రేహాన్, వనం హర్షిణి, జ్యోతి, పూస బాలమణి, రమేశ్, గోగు పద్మ, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

కోలాట బృందానికి డప్పుల పంపిణీ

చిట్యాల :మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన రేణుకా ఎల్లమ్మ కోలాట బృందానికి ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం డప్పులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోనేటి యాదగిరి, చెరుకు సైదులు, పట్ల జనార్దన్, బొడ్డు శ్రీను, కురుపాటి లింగయ్య, చెరుకు యాదమ్మ, మెడబోయిన శ్రీనివాసులు పాల్గొన్నారు.

త్వరలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం

- ప్రజాపాలన ప్రజలకు మేలు
- రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

తిప్పర్తి కంకణాలపల్లిలో బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పక్కన జడ్పీటీసీ పాశం రాంరెడ్డి

తిప్పర్తి, జనవరి 22: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు త్వరలో అమలు చేస్తామని, ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలు జరిగాయని, ఎవరు అధైర్య పడవద్దని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని దుప్పలపల్లిలో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం భవనం సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం పీ డబ్ల్యూ రోడ్డు నుంచి కంకణాలపల్లి వరకు బీటీ రోడ్డు పనులను, రామలింగాలగూడెంలో బ్రిడ్జిని ప్రారంభించారు. అలాగే కంకణాలగూడెం, రామలింగాలగూడెం పంచాయతీ భవన నిర్మాణాలకు, జొన్నగడ్డలగూడెంలో గ్రామపంచాయతీ భవనాన్ని సోమవారం మంత్రి ప్రారంభించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ త్వరలో పూర్తి చేసి ప్రజాపాలన కొనసాగిస్తామని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కలిసి రాష్ట్రం పూర్తి స్థాయిలో అభివృద్ధి జరిగేలా చర్యలు చేపడతామన్నారు. జొన్నగడ్డల గూడెంలో రామాలయం నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని, వెంటనే లక్ష రూపాయలను అందజేశారు. ప్రతి గ్రామంలో గుడి బడి ఉండేలా చూస్తానన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే కాల్వలు తవ్వించడం జరిగిందన్నారు. రైతు బంధు జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పాశం రాంరెడ్డి, ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మి ,డీసీసీబీ డైరెక్టర్ పాశంసంపత్‌రెడ్డి, ఇన్‌చార్జి మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేశ్ గౌడ్, డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచులు సుశీల, శ్రీదేవి, వెంకట్రారెడ్డి, కొన జాన య్య, నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ, జనవరి 22 : ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో మంత్రి పాల్గొని కలెక్టర్ హరిచందన, అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యుత్ సమస్య లేకుండా ఆ శాఖకు నిధులు మంజూరు చేయాలని ఎస్‌పీడీసీఎల్ ఎస్‌ఈని ఆదేశించారు. అనంతరం వివిధ కరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రగతి భవన్‌లో సామాన్యుల సమస్యలు వినేందుకు ప్రజా దర్బార్ నిర్వహించి ముఖ్యమంత్రి, మంత్రులు వినతులు స్వీకరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా 1.50 కోట్ల దరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు. నిరుద్యోగ యువతకు శిక్షణ అందించేలా రూ.20 కోట్లతో ఐటీఐ వద్ద ఏర్పాటు చేసే స్కిల్ డెవెలప్‌మెంట్ సెంటర్‌కు ఈ నెల 26న శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి కలెక్టరేట్ వద్ద 10 ఎకరాల స్థలంలో లేఅవుట్, రోడ్లు పూర్తి చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామన్నారు. జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని తెలిపారు. రూ.510 కోట్లతో ఏఎమ్మార్పీ లైనింగ్ పనులు, రూ.350 కోట్లతో డిస్ట్రిబ్యూటరీల రిపేర్ చేయనున్నట్లు తెలిపారు.. ఎస్‌ఎల్‌బీసీ కెనాల్ పనులు కూడా చేపడుతామన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్

దేవరకొండ : ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులతో సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి, జనవరి 22 : పేద ప్రజలకు మెరుగైన వైద్యం సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం వైద్యులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలూనాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి పేదవాడికి మెరుగైన సేవలు అందించాలని వైద్యులకు సూచించారు. ప్రభుత్వ దవాఖానను 100 పడకల స్థాయిని పెంచడానికి కృషి చేస్తానని అన్నారు. వైద్యులు ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందుల కలుగకుండా మెరుగైన సేవలు అందించాలన్నారు. విధుల పట్ల వైద్యులు అలసత్యం వహించారదనిఅన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు నల్లగాసు జాన్ యాదవ్, దూదిపాల రేఖా శ్రీధర్‌రెడ్డి, సిరందాసు కృష్ణయ్య, వెంకటయ్య, డీసీహెచ్ మాతృనాయక్, ఆసుపత్రి సూపరిటెండెంట్ రాములు నాయక్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయాల్లో ఎమ్మెల్యే బీఎల్ఆర్ ప్రత్యేక పూజలు

ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జనవరి 22: అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం సందర్భంగా సోమవారం పట్టణంలోని అభయాంజనేయ, కన్యకపరమేశ్వరి ఆలయాల్లో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయాలకు వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ప్రత్యేక పూజలు

నకిరేకల్ : రామలింగేశ్వర ఆలయంలో పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్, జనవరి 22 : అయోధ్యలో రామమందిరం ప్రారంభం, బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా నకిరేకల్ పట్టణంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తిని ఆలయ సంప్రదాయాల ప్రకారం చైర్మన్ ఉప్పల సంతోష్ సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, ఆలయ పురోహితులు జిగురు లక్ష్మీనర్సింహమూర్తి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సైదిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గుర్రం గణేశ్, కౌన్సిలర్ చౌగోని రాములమ్మ సైదులు పాల్గొన్నారు.

ఫిర్యాదు దారులతో మాట్లాడుతున్న ఎస్పీ చందనాదీప్తి

బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా చూడాలి

- ఎస్పీ చందనాదీప్తి

నీలగిరి, జనవరి 22 : పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ చందనాదీప్తి అన్నారు. సోమవారం తన ఛాంబర్‌లో జిల్లా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఆమె ఫిర్యాదులు స్వీకరించారు.30 ఫిర్యాదులు రావడంతో ఆయా పోలీస్ స్టేషన్లలో అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. సివిల్ కేసులన్నీ కోర్టులోనే పరిష్కరించుకోవాలని కోరారు. జిల్లాలో చాలా ప్రాంతాల నుంచి భూస మస్యలపై ఫిర్యాదుల వస్తున్నాయని చెప్పారు.

గురుకుల ప్రవేశానికి దరఖాస్తులు

నిడమనూరు, జనవరి 22 : మండల కేంద్రంలోని మైనార్టీ బాలుర గురుకుల పాఠశాలలో రానున్న విద్యా సంవత్సరానికి 5,6,7,8 తరగతుల్లో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పాశం వెంకట్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి లో మొత్తం 80 సీట్లకు ఎస్సీ లు-5, బీసీలు-10, ఎస్టీలు-3, ఓసీ లు-2 సీట్లు కేటాయిస్తారని, 6,7,8 తరగతుల్లో మైనార్టీలకు మాత్రమే ప్రవేశం ఉంటుందని పేర్కొన్నారు. వివరాల కోసం 8184996782, 98481 73244 నంబర్లను సంప్రదించాలని కోరారు.

వైభవంగా సీతారామచంద్ర స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

నార్కట్‌పల్లి, జనవరి 22 : మండలంలోని మాంద్ర గ్రామ శివారులో గల సీతారామచంద్ర స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. అంతకు ముందుకు ఎమ్మెల్యేకు ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికింది.

లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆర్థిక సాయం

నకిరేకల్, జనవరి 22 : నకిరేకల్ పట్టణంలోని మూసీ రోడ్డులో నివాసం ఉంటున్న పావురాల చంద్రమ్మ క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. దాంతో ఆమె చికిత్స కోసం లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.20,200 అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు కర్నాటి నరేశ్, నర్సింహా, శ్రీధర్, శ్రీను, శ్రీకాంత్, నరేందర్, కృష్ణప్రసాద్, ప్రవీణ్, పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ వర్కర్ కుటుంబానికి..

డిండి : మండలంలోని ఖానాపూర్ గ్రామ పంచాయతీ వర్కర్‌గా పని చేస్తున్న చాట్ల శారద ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామస్తులు రూ.64,100లు నగదు, 100 కిలోల బియ్యం సోమవారం ఆమో కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో దోకూరి రమేశ్, నక్క తిరుపతయ్య, అనుపటి వెంకటయ్య, ఎండీ.భాషా, బి.ఆంజనేయులు, వేముల శ్రీను పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ కుటుంబానికి ..

మిర్యాలగూడ రూరల్ : మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు పరిధిలో సాల్వేన్‌ఆయిల్ అంగన్‌వాడీ సెంటర్‌లో టీచర్‌గా పని చేస్తున్న చకిలం విజయశ్రీ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. ఐసీడీఎస్ తరపున రూ.20 వేలు చెక్కును సూపర్ వైజర్ రాధిక సోమవారం ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఓటు నమోదుపై పట్టభద్రులకు అవగాహన కల్పించాలి : కలెక్టర్ హరిచందన

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన

నల్లగొండ, జనవరి 22: వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో అర్హులైన పట్ట భద్రులను ఓటర్‌గా నమోదుకు విస్తృత ప్రచారం చేసి అవగాహన కల్పిం చాలని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నికపై నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన అదనపు కలెక్టర్లు(రెవెన్యూ), ఆర్డీఓలు, సహాయ రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి ఓటర్ నమోదు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, కనీస వసతులు, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లు ఏర్పాటు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి అర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరినీ ఓటర్‌గా నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదుకు నవంబర్, 1-2020 నాటికి డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై మూడేండ్లలో పూర్తి కావాలన్నారు. సమావేశంలో నల్లగొండ, వరంగల్, ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) పాల్గొన్నారు

అస్సాం ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం

హాలియాలో అస్సాం ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

హాలియా, జనవరి 22: అస్సాంలో కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ జోడో న్యాయ యాత్రను బీజేపీ నాయకులు, కార్యకర్తలు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హాలియాలో సోమవారం అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గౌని రాజారమేశ్ యాదవ్ మాట్లాడుతూ బీజేపీ చేస్తున్న అన్యాయాలకు వ్యతిరేకంగా రాహుల్‌గాంధీ న్యాయ యాత్ర చేపట్టితే అస్సాం సీఎం బీజేపీ నాయకులు, కార్యకర్తలను ఉసిగొల్పడం వల్ల యాత్రను అడ్డుకున్నారని ఆరోపించారు.కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, అనుముల అంజి, కాసర్ల గిరి, మహేశ్, శ్రీను, కోటేశ్, పవన్‌కుమార్, రామునాయక్, సత్యనారాయణచారి, సాయి, శ్రవణ్, కోటేశ్ తదితరులున్నారు.

ప్రార్థనా సమయంలో కుప్పకూలిన విద్యార్థి

- కొండమల్లేపల్లి సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలలో విషాదం

దాసరి భార్గవి(ఫైల్)

కొండమల్లేపల్లి, జనవరి 22 : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థిని సోమవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది .ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. పీఏపల్లి మండలంఅంగడిపేటకు చెందిన దాసరి అంజనేయులు-ఆండాలు దంపతులకు ముగ్గురు కూమార్తెలు, ఒక కుమారుడు. ఆంజనేయులు అంగడిపేటలో ఆటో నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నాడు. రెండో కుమార్తె భార్గవి(14) కొండమల్లేపల్లి సాంఘిక సంక్షేమ ఎస్సీ గురుకుల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నది. సంక్రాంతి సెలవులకు ఇంటికి వెళ్లి ఆదివారం మధ్యాహ్నం పాఠశాలకు వచ్చింది. ఈ క్రమంలో సోమవారం ఉదయం ప్రార్థన సమయంలో ఒక్కసారిగా కింద పడిపోయింది. దాంతో పాఠశాల ఉపాధ్యాయులు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే విద్యార్థిని మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న మృతురాలి తల్లిదండ్రులు ప్రభుత్వ దవాఖానకు తరలివచ్చారు వారు మాట్లాడుతూ తమ కుమార్తెకు ఎలాంటి అనారోగ్యం లేదని పాఠశాల నిర్వాహకుల వేధింపుల వల్ల మృతి చెందిందని ఆరోపించారు.

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

కాగాభార్గవి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని కోరుతూ విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేస్తూ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. దాంతో పోలీసులు జోక్యం చేసుకుని విద్యార్థిని తల్లిదండ్రులకు న్యాయం చేస్తామని చెప్పడంతో రాస్తోరోకో విరమించారు.

ఎమ్మెల్యే బాలూనాయక్ పరామర్శ

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ విద్యార్థిని మృత దేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం ఇప్పిస్తానని హమీ ఇచ్చారు. అలాగే విద్యార్థిని మృతి ఘటనపై విచారణ జరుపాలని పోలీసులకు ఆదేశించారు. మృతిరాలి తండ్రి ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వన్య ప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

- సెంట్రల్ కమిటీ సభ్యులు
- నల్లమల అటవీ ప్రాంతంలో పర్యటన
- పలు అభివృద్ధి పనుల పరిశీలన

పాలపేడ అటవీ ప్రాంతంలో సెంట్రల్ కమిటీ సభ్యులతో అటవీ శాఖ అధికారులు

చందంపేట, జనవరి 22 : వన్య ప్రాణులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని నేషనల్ టైగర్ కన్జర్వేషన్ ఆఫ్ అథారిటీ సెంట్రల్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. చందంపేట మండలంలోని కంబాలపల్లి, రేకులయం, ఏలేశ్వరం, చిత్రియాల, పెద్ద మూల పరిధిలోని ఎర్రపేడ, పాలపేడ, దయ్యంసేల నల్లమల అటవీ ప్రాంతాన్ని వారు పలు జిల్లాల డీఎఫ్ఓలతో కలిసి సోమవారం సందర్శించారు. అటవీ ప్రాంతంలో చేపడుతున్న అభివృద్ధి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ రాజశేఖర్ సెంట్రల్ కమిటీ సభ్యులకు నల్లమల అటవీ ప్రాంతంలో పెరిగిన జంతువుల వివరాలను తెలిపారు. సాసర్ పిట్స్, ట్రాప్ కెమెరాలతో పాటు అటవీ ప్రాంతంలో ఏ ఏ రకం చెట్లు ఉన్నాయో, అటవీ సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను సెంట్రల్ కమిటీ సభ్యులు పరిశీలించారు. అలాగే నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న 25వేల హెక్టార్ల అటవీ ప్రాంతంలో ఇప్పటికే 5 లక్షల మొక్కలు నాటినట్లు కమిటీ సభ్యులకు అధికారులు తెలిపారు. దాంతో అటవీ ప్రాంతం దట్టమైన చెట్లతో ఉన్నట్లు తెలిపారు. ఇటీవల చేపట్టిన శాకాహార జంతు గణనలో నల్లమల అటవీ ప్రాంతంలో జంతువుల సంఖ్య పెరిగినట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. వారి వెంట నాగర్‌కర్నూల్ డీఎఫ్ఓ రోహిత్, ఎఫ్‌డీఓలు సర్వేశ్వర్, శ్రీనివాస్‌గౌడ్, ఎఫ్ఆర్ఓలు సాయిప్రకాశ్, భాస్కర్, సెక్షన్ ఆఫీసర్లు శ్రీదేవి, రాగ్య, సైదులు, బీట్ ఆఫీసర్లు ఉన్నారు.

పార్వతీపురంలో వైద్య శిబిరం ఏర్పాటు

నిడమనూరు, జనవరి 22 : మండలంలోని పార్వతీపురంలో విషజ్వరాల నివారణ కోసం వైద్యారోగ్య శాఖ అధికారులు సోమవారం ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలో విష జ్వరాల నేపథ్యంలో గ్రామానికి కీడు సోకిందనే కారణంతో గ్రామస్తులు ఊరు వదిలి వనభోజనాలకు వెళ్లిన ఘటనపై 'నమ స్తే తెలంగాణ'లో ప్రచురితమైన వార్తా కథనానికి అధికారులు స్పందించారు. సోమవారం ఉదయం గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి గ్రామస్తుల నుంచి రక్త నమూనాలు సేకరించారు. వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేశారు. గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. డీఎంహెచ్ఓ కొండల్‌రావు గ్రామానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. వీధుల్లో పర్యటించి విషజ్వరాల తీవ్రతకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గ్రామస్తులకు సోకిన జ్వరాలు సాధారణ విషజ్వరాలుగానే గుర్తించినట్లు తెలిపారు. వైద్య శిబిరాన్ని మరికొద్ది రోజులపాటు కొనసాగించి పూర్తిస్థాయిలో చికిత్స అందిస్తామన్నారు. సోమవారం 58 మందికి రక్త పరీక్షలు చేయగా 40 మంది రక్త నమూనాలను పరీక్షల నిమిత్తం జిల్లా కేంద్రంలోని దవాఖానకు పంపినట్లు పీహెచ్ఈ వైద్యాధికారి మాధవ్‌కుమార్ తెలిపారు. తెలిపారు. డీపీఓ విష్ణువర్ధన్‌రెడ్డి ఫోన్ చేసి దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని ఎంపీఓ రామలింగయ్యకు సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి, జిల్లా మలేరియా అధికారి రుద్రాక్షి దుర్గయ్య, సర్పంచ్ వంకా బ్రహ్మన్న, ఉప సర్పంచ్ కాసోజు తిరుపతాచారి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంకతి సత్యం, నిడదవోలు కృష్ణమూర్తి, పాల్గొన్నారు.

ఏఎన్ఎంపై కార్యదర్శి గరం..

పార్వతిపురంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం వద్ద, ఎన్ఎస్పీ కాల్వ వెంట చెత్తా చెదారం తొలగించాలని ఏఎన్ఎం పద్మపై పంచాయతీ కార్యదర్శి మల్లీశ్వరి గరమయ్యారు. డీఎంహెచ్ఓ కొండల్‌రావు గ్రామానికి రానున్నారన్న సమాచారం మేరకు పారిశుధ్య నిర్మూలన చర్యలు చేపట్టాలని కోరగా.. అందరి ముందే నిధుల్లేవ్ ఏం చేయాలంటూ మండిపడటంతో ఆశ్చర్యపోవడం అక్కడున్న అధికారులు, మీడియా ప్రతినిధుల వంతయ్యింది. పార్వతిపురం పంచాయతీ రాజస్వగూడెం, శాఖాపురం గ్రామ పంచాయతీల పరిధిలో కొంత భాగముండగా సమన్వయలోపంతో నిర్లక్ష్యం చేశారన్న విమర్శలు గ్రామస్తుల నుంచే వినిపించడం గమనార్హం.

సమన్వయంతో సోషల్ ఆడిట్ పూర్తి చేయాలి

- ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ రూరల్, జనవరి 22 : పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయంతో సోషల్ ఆడిట్ సిబ్బందికి సహకరించి పూర్తిచేసేలా చూడాలని ఎంపీడీఓ గార్లపాటి జ్యోతి లక్ష్మి సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సోషల్ ఆడిట్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జాతీయ ఉపాధి హామీ పథకం 2022-23 సంవత్సరం పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించేందుకు వచ్చిన సిబ్బందికి పంచాయతీ కార్యదర్శులు ఉపాధి హామీ పనుల రికార్డులను ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి స్వాధీనం చేసుకొని చేపట్టిన పనులను, పనులకు చెల్లించిన బిల్లులను బేరీజు వేసుకొని గ్రామ పంచాయతీలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

సోష ల్ ఆడిట్ సిబ్బంది అడిగిన రికార్డులు, పనుల వివరాలను వెంటనే